## కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం...

-రాజంపేట సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం,,,

-కార్యకర్తలకు అండగా ఉండడం నాయకుల బాధ్యత

-అతి త్వరలోనే రాజంపేట సమస్యలకు పరిష్కారం,,,

-అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,,,

2



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
అన్నమయ్య
ఆదివారం 13 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# పేలిన తెలుగు తమ్ముళ్ళ అసంతృప్తి జ్వాల

రైల్వేకోడూరు నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న తెలుగుదేశం పార్టీ కరడుగట్టిన కార్యకర్తల కోపం కట్టలు తెంచుకుంది. సమన్వయ సమావేశం సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి, ఆయన కుటుంబీకుల వైఖరితోపాటు ఎమ్మెల్యే వైఖరి తో తమకు అన్యాయం జరుగుతుందని అసంతృప్తిగా ఉన్న పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పీకలదాకా కోపంతో అదను చూసి ఆగ్రహం చూపించారు. ఇలాంటి పరిస్థితి వచ్చేలా ఉందని "నేటి దినపత్రిక సూర్య" గత నెల 15వ తేదీన "నివురుగప్పిన నిప్పు" శీర్షికన ఆ పార్టీ నాయకత్వాన్ని హెచ్చరించినా వాళ్లు ఖాతరు చేయలేదు. శనివారం రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి సమన్వయ సమావేశంలో నేటి దినపత్రిక సూర్య రాసిన కథనం అక్షరాల నిజమైంది.

-రైల్వే కోడూరు టిడిపి కార్యాలయంలో రగడ,,

- టీడీపీ కరడు గట్టిన కార్యకర్తల్లో కట్టలు తెంచుకున్న కోపం

- రైల్వేకోడూరు టీడీపీ కార్యాలయం ధ్వంసం

- సరిగ్గా నెలప్పుడు "నివురుగప్పిన నిప్పు" కథనంతో హెచ్చరించిన నేటి దినపత్రిక సూర్య

- తేలిగ్గా తీసుకున్న నాయకత్వం



జిల్లా మంత్రి సాక్షిగా కట్టలు తెంచుకున్న తమ్ముళ్ళ అసంతృప్తి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: 2024 ఎన్నికలకు ముందు రైల్వే కోడూరు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి మార్పు, జనసేనకు టికెట్ కేటాయించినప్పటి నుండి ఎన్నికలలో గెలిచిన తర్వాత వర్గ విభేదాలతో నివురు కప్పిన నిప్పులా ఉన్న కార్యకర్తల అసంతృప్తి శనివారం అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి సాక్షిగా బట్టబయలైంది. ఈఅసంతృప్తి ఆగ్రహంగా మారి టిడిపి అగ్రనాయకుల సాక్షిగా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయం అద్దాలు కుర్చీలు ధ్వంసం కావడంతో పాటు మిగతా 2లో


సూర్య
15 Mar 2025 - Page 1
నివురుగప్పిన నిప్పు

మార్చి 15న వెలువడిన నేటిదినపత్రికలో సూర్యలో కథనం


నివురుగప్పిన నిప్పు







# నా కుటుంబంపై కామెంట్‌చేస్తే తిరగలేవు

-వైసిపిలో నీ స్థానం ఏంటీ రమేష్ రెడ్డీ...

-రూ.11 కోట్లతో అమ్ముడుపోయావు

-డబ్బులు వసూలు చేసినట్లు నిరూపించగలవా

-వచ్చే ఎన్నికల్లో నీవు వైసిపి అభ్యర్థివా?

-నీ పక్కన ఉన్న వాళ్లు రౌడీషీటర్లు కాదా?

- అధికారం అడ్డుపెట్టుకుని రాజకీయం చేయలేదు

-రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి మా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తున్నారని, నిరాధారమైన కామెంట్లు చేస్తే రాయచోటిలో నీవు తిరగలేవని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. శనివారం నాడు స్టేట్ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మా కుటుంబం రాజకీయాల్లో ఉంటూ నిక్కచ్చిగా రాజకీయాలు చేస్తున్నామన్నారు. రాయచోటిలో నీకు అడ్రస్ ఉందా అని ప్రశ్నించారు. గత 15 సంవత్సరాలుగా టిడిపి ఇన్చార్జిగా ఉంటూ సూడో ఎమ్మెల్యేగా పనిచేశావన్నారు. వేలాది మంది కార్యకర్తల, మహిళల మాన, ధన ప్రాణాలతో అడుకున్నావన్నారు. లక్కిరెడ్డిపల్లెలో, రాజంపేటలో, రాయచోటిలలో నాలుగు సార్లు ఓడిపోయిన వ్యక్తి దుస్తులు ఊడదీసి కొడుతాడు అంటా. ఎప్పుడు మీరు అధికారం లోకి వచ్చేది, ఇంకా భ్రమలో ఉన్నావా రమేష్ రెడ్డి. రూ.11 కోట్లకు అమ్ముడుపోయి వైసిపిలో చేరావన్నారు. వైసిపి పార్టీలో నీ స్థానం ఎంటీ రమేష్ రెడ్డీ అని ప్రశ్నించారు. 9 నెలలుగా అధికారంలో ఎక్కడైనా దందాలు చేశామా అని ప్రశ్నించారు. క్రషర్ల యాజమానుల దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు నిరూపించ గలవా. గత టిడిపి హయాంలో నీరుచెట్టు కింద బినామీ పేర్లుపెట్టి డబ్బులునొక్కింది నీవుకాదా అని ప్రశ్నించారు. మాపై నిందలువేయడం మానుకోవాలన్నా రు. ఆ నాడు జగన్ గురించి ఏమి మాట్లాడినావు గుర్తు ఉందా. ఈనాడు ఏమి మాట్లాడుతున్నావు. మిగతా 2లో



# శభాష్ "రాజు"

-కార్యకర్తలకు అండగా ఉండాలి,,,

-అన్ని సమస్యలను పరిష్కరిస్తా,,,

-రాజంపేట నియోజక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా,,,

-ఈ సారి టీడీపీ జెండా ఎగరాలి,,,

-కష్టపడ్డ ప్రతి టిడిపి కుటుంబ సభ్యునికి మంచి జరుగుతుంది,,,

-ముఖ్యమంత్రితో భేటీ అయిన చమర్తి జగన్మోహన్ రాజు,,,

-ముఖ్య నాయకులతో ఆత్మీయంగా మాట్లాడిన ముఖ్యమంత్రి



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: శభాష్ రాజు కార్యకర్తలకు అండగా ఉంటున్నారు, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది, అన్ని విషయాలు గమనిస్తున్నాం త్వరలోనే రాజంపేట కు మంచి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలియజేశారు. శనివారం ఒంటిమిట్టలో ముఖ్యమంత్రిని టిడిపి రాజంపేట పార్లమెంట్ మిగతా 2లో





## నేడు భాకరాపేటలో గ్రామ దేవత నడివీధి గంగమ్మ తల్లి జాతర

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఆదివారము అంగరంగ వైభవంగా భాకరాపేట గ్రామ దేవత నడివీధి గంగమ్మ తల్లి జాతర జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు ప్రతి ఒక్కరు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరిన కోరికలు తీర్చే తల్లి భాకరాపేట గ్రామ దేవత నడివీధి గంగమ్మ తల్లిని వారు తెలిపారు.

## చౌడేశ్వరిదేవి ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మాలి

**-చౌడేశ్వరి దేవి ఉత్సవాల్లో రాష్ట్రటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ చౌడేశ్వరి దేవి ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా అని రాష్ట్రటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు,రాయచోటి నియోజవర్గ టిడిపి నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామాపురం లో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి ఆయన ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాలను ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. జ్యోతి ఉత్సవాల ఊరేగింపు కార్యక్రమం పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగేందుకు అందరూ సమిష్టిగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మార్కాపురం వెంకటేశ్వర్లు(చిట్టి) రత్నం, చెంగా ఈశ్వరయ్య, భోజనపు బలరాం, పురం రెడ్డయ్య, వేంకటాద్రి, రామచంద్ర, ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబును శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నా కుటుంబంపై కామెంట్‌చేస్తే తిరగలేవు

**(మొదటి పేజీ తరువాయి)**మతి ఏమైనా భ్రమించినదా. రౌడీయిజం గురించి మాట్లాడు తున్నావు, ముందు రౌడీయిజం లేదా అని ప్రశ్నించారు. నీ పక్కన ఉన్న వాళ్లు రౌడీషీటర్లు కాదా అని ప్రశ్నించారు. నీ క్రషర్ మిషన్ కు ఫైన్ వేపించానని చెబుతున్నావు, నేను ఏమైనా మైనింగ్ మినిస్టరా, ఎన్ఫోర్సుమెంట్ అధికారులు రూ.12 కోట్లు నీ క్రషర్ మిషన్ కు ఫైన్ వేస్తే నేను బాధ్యునా అని ప్రశ్నించారు. నేషనల్ హైవే అధికారులు నీకు పనులకు సంబంధించి అనుమతులు రాలేదని నోటీసులు పంపారు తెలియదా. నెల్లూరు వ్యక్తులకు పనులు చేయడానికి అనుమతులు వస్తే నీవు రాత్రి పూట జెసిబి, రోడ్డు రోలర్లతో పనులు చేయడం నిజం కాదా. వైఎస్ భారతిపై కామెంట్లు చేసిన వ్యక్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. వచ్చే 2029లో నీవు వైసిపి అభ్యర్థివా అని ప్రశ్నించారు. గతంలో టిడిపి పార్టీలో చేసిన తప్పులవల్ల నీకు టిక్కెట్ రాలేదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు .ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శభాష్ "రాజు"

**(మొదటి పేజీ తరువాయి)**అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి ప్రస్తుత రాజంపేట పరిస్థితులు, చేపట్టవలసిన అభివృద్ధి పనులు, ఈ సమస్యలను జగన్మోహన్ రాజు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరించడమే కాకుండా, అభివృద్ధికి పెద్దపీట వేస్తానని, కలిసికట్టుగా పనిచేసి 2029 ఎన్నికలలో రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేసేలా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గ నాయకులకు సూచించారు. శనివారం ఒంటిమిట్టలో ముఖ్యమంత్రిని రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్వయంగా చమర్తి జగన్మోహన్ రాజు చెబుతున్న అన్ని విషయాలను శ్రద్ధగా విని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, కష్టపడే ప్రతి నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందని, రాజంపేటలో తెలుగు తమ్ముళ్లు ఐక్యంగా పని చేసి రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ , రాజంపేట తెలుగు తమ్ముళ్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్న చమర్తి జగన్మోహన్ రాజును ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో టిడిపి జెండా రెపరెపలాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.త్వరలోనే రాజంపేట కు మంచి జరుగుతుందని,ప్రతి కార్యకర్త సగవర్వంగా తల ఎత్తుకొని తిరిగేలా టిడిపి పాలన ఉంటుందని, కార్యకర్తల కోసం ప్రతి నాయకుడు నిలబడాలని, భవిష్యత్తులో కార్యకర్తలకు అండగా నిలబడే నాయకుడికే అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు.



# కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం...





**రాజంపేట, మేజర్‌న్యూస్:** కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తూ, వారికి అండగా ఉండడమే నాయకుల బాధ్యత అని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, అతి త్వరలో రాజంపేట నియోజకవర్గ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, సమన్వయ కమిటీలో నాయకులు చెప్పిన ప్రతి అంశాన్ని టిడిపి అధినేత దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. రాజంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం జరిగిన టిడిపి నియోజకవర్గ సమన్వయ సమావేశంలో ఆయన ఈ మేరకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్4 ఇంచార్జ్ దీపక్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు , ఇతర నాయకులు మండల ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# పేలిన తెలుగు తమ్ముళ్ళ అసంతృప్తి జ్వాల

**(మొదటి పేజీ తరువాయి)**పలువురికి స్వల్ప గాయాలు అవ్వడం తో సమన్వయ సమావేశం కాస్త సమస్యల సమావేశంగా మారింది. గెలిచినప్పటి నుండి రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి మాత్రమే కార్యక్రమాలు నిర్వహిస్తుండడం, నియోజకవర్గ మిగిలిన నాయకులకు గాని, టిడిపి పుట్టినప్పటి నుండి పార్టీకి పనిచేస్తున్న కార్యకర్తలకు కానీ ఎటువంటి కార్యక్రమాలకు పిలుపులు లేకపోవడం, నియోజకవర్గంలో ఇంచార్జి కుటుంబ సభ్యుల పెత్తనం తప్ప, గతంలో పనిచేసిన నాయకులకు గాని కార్యకర్తలకు గాని ఏ మాత్రం మర్యాద ఇవ్వడం లేదని , కనీసం పనులు కూడా జరగడం లేదనీ, వైసీపీ నాయకులకు ప్రయారిటీ ఇస్తున్నారని అనేకమంది నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా విమర్శలు కూడా చేశారు. అయితే అతను కోసం ఎదురుచూస్తూ అనేకమార్లు అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేశారు. అయితే ప్రస్తుతం సమన్వయ కమిటీ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జోన్ ఫోర్ ఇంచార్జ్ దీపక్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు శనివారం రైల్వే కోడూరుకు రావడంతో తమ అసంతృప్తి వెళ్ళగక్కేందుకు ఏకంగా టిడిపి కార్యాలయం ను ధ్వంసం చేయడంతో రైల్వే కోడూరు లో ఉన్న అసంతృప్తి ఒక్కసారిగా భగ్గుమంది.



**షట్టర్లు వేసి మరి సమన్వయ సమావేశం,,,**

నియోజకవర్గంలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరి అసంతృప్తి నాయకులు కార్యకర్తలు టిడిపి కార్యాలయం పై దాడులకు దిగడంతో షట్టర్లు వేసుకుని పోలీసుల సహాయంతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అవసరం ఉన్నవారి ని లోనికి పిలిపించుకుంటూ వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ, ఆగ్రహాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అయితే బయట మాత్రం అసంతృప్తి నాయకులు కార్యకర్తలు పార్టీ పుట్టినప్పటినుంచి పని చేస్తున్నాం మమ్మల్ని అంటరాని వారిలా చూస్తున్నారు, అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదు, నా మీదే కేసులు పెట్టిస్తున్నారు, మమ్మల్ని బెదిరిస్తున్నారు, మా భూములనే ఇతరులకు అప్పచెప్పేందుకు కృషి చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. మరి ఇన్చార్జి మంత్రి హోదాలో బీసీ జనార్దన్ రెడ్డి రైల్వే కోడూరులో రాజుకున్న అసంతృప్తిని ఎలా చల్లారుస్తారో చూడాలి,,,

**ఇప్పుడు కర్తవ్యం ఏమిటో,,,**

సమన్వయ కమిటీ పేరుతో రైల్వే కోడూరు కు వచ్చిన టిడిపి అగ్ర నాయకులకు తెలుగు తమ్ముళ్ల తమ ఆగ్రహాన్ని దాడుల రూపంలో చూపించారు. మరి ఇప్పుడు ప్రస్తుత కర్తవ్యం ఏమిటో, ఈ అసంతృప్తిని సద్దుమణిగేలా చేసేందుకు నాయకుల దృష్టి సారించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజవర్గంలో ప్రస్తుత ఇంచార్జ్ రాకమునుపు నుండి కస్తూరి విశ్వనాథ్ నాయుడు, బత్యాల చంగల్ రాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్ వంటి నాయకులు టిడిపిని ముందుండి నడిపించారు. ఎప్పుడైతే రైల్వే కోడూరు ఇన్చార్జిగా ముక్కా రూపానంద రెడ్డి బాధ్యతలు చేపట్టి ఎలక్షన్లు ముగిసిన తర్వాత నుండి పూర్తిగా పై నాయకులను పక్కన పెట్టేయడం, వారికి సంబంధించిన కార్యకర్తలకు ఏ పనులు జరగకపోవడం, వారిని అనగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలే రైల్వే కోడూరు అసంతృప్తికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. శనివారం అసంతృప్తి వెళ్ళ గక్కిన వారిలో ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గం, బలిజ సామాజిక వర్గం తో పాటు దళిత సామాజిక వర్గం నేతలు కూడా భారీగా రావడం చూస్తుంటే అసంతృప్తి వెళ్ళగక్కేందుకు సమన్వయ సమావేశాన్ని వేదికగా చేసుకున్నారని స్పష్టంగా తెలుస్తుందని పలువురు తెలియజేస్తున్నారు.

**పార్టీ ఎవరి సొత్తు కాదు,,,**

తెలుగుదేశం పార్టీ ఎవరు సొత్తు కాదని, ఎన్నో సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని కార్యకర్తలుగా పనిచేస్తున్నామని, అధికారంలో ఉన్న లేకున్నా పార్టీని నమ్ముకుని ఉన్నామని, అయితే ప్రస్తుతం తమకు పార్టీలో కనీసం మర్యాద లేదని, తమ పార్టీలోనే తాము దిక్కులేని వారిగా ఇబ్బందులు పడుతున్నామని, తమను పట్టించుకునే దిక్కేలేరని టిడిపి కార్యకర్తలు ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ టిడిపి సమన్వయ సమావేశంలో జనసేన ఎమ్మెల్యే కి, నాయకులకు ఏం పని అని, జనసేన సమావేశాల్లో టిడిపి నాయకులు ఎవరైనా పాల్గొంటున్నారా అని ప్రశ్నించారు. టిడిపి సమన్వయ మీటింగ్ లో కూడా జనసేన ఎమ్మెల్యే, జనసేన నాయకులు వచ్చి కూర్చోవడం పట్ల తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కూటమి సమావేశం కాదని, ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు పార్టీని చేతులకు తీసుకొని కార్యకర్తలకు అన్యాయం చేస్తూ, పార్టీని నాశనం చేసే చర్యలు చేస్తే కరడు కట్టిన టిడిపి శ్రేణులుగా ఊరుకునే ప్రసక్తే లేదని, ఇప్పటివరకు ఓపిక పట్టామని ఇకపై అధిష్టానం వద్ద తాడోపేడో తేల్చుకుంటామని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి టిడిపి సమన్వయ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేకి ఏం పని అని ప్రశ్నించిన తెలుగు తమ్ముళ్లకు జవాబు ఎవరివాలో అర్థం కావడం లేదు. ఇంతకీ రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే టిడిపి సమన్వయ సమావేశానికి హాజరు కావడం కూడా ఒకింత తెలుగు తమ్ముళ్ళ ఆగ్రహానికి కారణం కావచ్చు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సమన్వయం చేద్దామని వచ్చిన అగ్ర నాయకులకు సమన్వయం అటు ఉంచితే అసంతృప్తికి సమాధానం చెప్పేందుకు కూడా వీలు లేకుండా షట్టర్లు వేసుకుని మరి సమావేశం నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో శనివారం విడుదలైన సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ పి శ్రావణి 966, డి భవ్య 921, ఎన్ పూజ 917, బైపిసి కే నవీన్ మస్తాన్ 918, ఎస్ శాలిని 916, ఏ కావ్య 871, ఎస్ఎండి ఫైరోస్ 865, సిఇసి కే నీలవేణి 859, పీ ముబీనా 852, జి పావని 754, ఎస్ఎండి అలీ 749, ఎం ఇ సి ఎస్ ఉమేరా తబసుమ్ 811, పి మౌనిక 791, యు సారిక 711, ఎస్ స్పందన 653, కే కళందర్ 687 మార్కులు సాధించి సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 100% సాధించి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధ్యాపక బృందం అభినందించారు. తమ పిల్లల ప్రతిభకు కృషిచేసిన కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## బి. సి. సంక్షేమ గురుకుల కళాశాల, నందలూరు విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినుల ఫైల్ ఫోటో



**నందలూరు మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుక బడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల, నందలూరు విద్యార్థులు శనివారం వెలువడినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో వారి ప్రతిభను చాటారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 134 మంది కి గాను 131 మంది పాస్ అయ్యి 97.9 శాతం ఉత్తీర్ణత సాధించగా, మొదటి సంవత్సరంలో 144 మంది కి గాను 135 మంది పాస్ అయ్యి 93.54 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ ఎం.పి.సి లో 979 /1000 మార్కులతో కె.జయ లక్ష్మి మరియు బై.పి.సి నందు 979 / 1000 మార్కులతో ఎ.త్రిలోచన , సి.ఇ.సి నందు 952 /1000 మార్కులతో కె.పావనిలు కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఎం.పి.సి లో 459 /470 మార్కులతో ఎ.చంద్ర కళ మరియు బై.పి.సి నందు 423 / 440 మార్కులతో ఎన్.పూజిత శ్రీ , సి.ఇ.సి నందు 481/500 మార్కులతో ఎ.లక్ష్మి దేవి లు కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పాత్రికేయుడి ఇంట వికసించిన విద్యా కుసుమం

**- 989 మార్కులతో సత్తాచాటిన ఆర్.తేజస్విని**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పాత్రికేయుడు ఇంట విద్యా కుసుమం వికసించింది. రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీ డియట్ ఫలితాలలో మదనపల్లి పట్టణం శ్రీచైతన్య జూనియర్ కళాశాల నందు సీనియర్ ఇంటర్ ఎంపీసీ చదువుతున్న నేటి మనదేశం దినపత్రిక ఇంచార్జ్ రుద్రయ్యగారి రామశేషు కుమార్తె ఆర్.తేజస్విని 1000 మార్కులకిగాను 989 మార్కులు సాధించి సత్తాచాటింది. ఈ సందర్భంగా మదనపల్లె పట్టణంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని ఆర్.తేజస్వినిని కళాశాల ప్రిన్సిపల్ సి.శ్రీధర్ బాబు,వైస్ ప్రిన్సిపల్ డి.మధుకర్ రెడ్డి మరియు అధ్యాపకులు వీరబ్రహ్మం,బాలకృష్ణమ నాయుడు, గంగాధరలు అభినందించారు. అలాగే విద్యార్థిని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పాత్రికేయుడుగా రాణిస్తున్న రామశేషు తమ కుమార్తె ప్రతిభను ప్రోత్సహించడం పట్ల కళాశాల యాజమాన్యం అభినందించింది. తమ కుమార్తెకు నాణ్యమైన విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేసిన కళాశాల యాజమాన్యానికి పుష్ప గుచ్ఛం అందించి ఆర్.తేజస్విని తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విజయభారతి పాఠశాల అధినేత డాక్టర్ ఎన్.సేతు తమ పూర్వపు విద్యార్థిని తేజస్విని అత్యుత్తమ మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఏబిసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి బహుమతి అందజేసి ఆర్.తేజశ్వనిని ప్రశంసించడంతోపాటు భవిష్యత్తులో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో షిరిడి సాయి జూనియర్ కళాశాల హవా

**రాజంపేట,మేజర్ న్యూస్:** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీ షిరిడి సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు మెరిట్ స్కోర్ తో ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సిరీస్ తెలిపారు. విద్యార్థులు. సెకండ్ ఇయర్ ఎంపీసీ జి స్నేహలత రెడ్డి 980, సోనాలి బైపిసి విభాగం నందు 916 మార్కులు, %××% సి ఈ సి విభాగం నందు టి పూజిత 936 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ప్రధమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ పి సదా చరన్ 442 మార్కులు, బైపిసి విభాగం నందు ఎస్ ఆఫ్రిన్ 427 సీఈసీ విభాగం నందు డి రెడ్డి కీర్తన 483 మార్కులు సాధించారు. ఈ విజయంనికి దోహద పడిన విద్యార్థులు వారి తల్లి దండ్రులకు అధ్యాపక బృంధానికి కాకతీయ యజమాన్యం హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.



## ఇంటర్‌లో విద్యార్థులు ప్రతిభ...




**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాలలో తంబళ్లపల్లె విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓ త్యాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్ లు తెలిపారు. మోడల్ స్కూల్లో ఇంటర్ సీనియర్ విద్యార్థులు 97%, జూనియర్ 88%, జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్ 92%, జూనియర్ 72%, కస్తూరిబాలో సీనియర్ 100%, జూనియర్ 99% తో ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్లో జనార్ధన నాయుడు ఎంపీసీలో932/1000, ఎం ఈ సి లో మానస 859/1000, బైపీసీలో సిమ్రాన్ 932/1000, సీఈసీలో పూజిత 822/1000 మార్కులు జూనియర్ లో ఎంపీసీ లో అస్మిత 457/470, జోషిత 452/470, శిరీష 444/470, బైపీసీలో గీతాంజలి 394/440, సుజాత 387/440, ఎం ఇ సి ప్రవల్లిక 463/500, గాయత్రీ భవాని 429/500, సీఈసీ పావని451/500, అర్చన 436/500 భవిత 431/500 మార్కులు సాధించగా జూనియర్ కళాశాలలో బైపిసి లో శ్రావణి 944/1000, ఎంపీసీలో రెడ్డి శేఖర్ 907/1000, సీఈసీలో వెంకటరమణ 875/1000 జూనియర్ ఇంటర్లో ఎంపీసీ లో రుకయ్య టాప్సం 418/500, యామిని 415/500, భాను ప్రకాష్ 412/500 సీఈసీ లో సాయి జ్యోతి 419/500, బైపీసీలో నిఖిత340/400, కస్తూరిబాలో సీనియర్ బైపీసీలో 691/1000, జూనియర్ బైపీసీలో వైష్ణవి 420/440 మార్కులు సాధించారు. మండలంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభ కనపరచడంపై ఎంఈఓ త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అమరేంద్ర కుమార్, కస్తూరిబా ఇంచార్జ్ సుమతి లు అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీసాయి చైతన్య విద్యార్థుల విజయనాదం

**- అభినందించిన కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు తమ హవాను కొనసాగించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణంలో కేక్ కట్ చేసి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు గాను ఛాయకృష్ణ 984,ముస్కాన్ 973,బైపీసిలో మరియమ్ 982,ఎంఈసీలో పుతిన్ రెడ్డి 970,సీఈసీలో కరిష్మా 950 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. అదేవిధంగా సీనియర్ ఎంపీసీలో 950లకుపైగా 30 మంది విద్యార్థులు,900లకుపైగా 20 మంది విద్యార్థులు,బైపీసీలో 900పైగా 8 మంది,సీఈసీలో 900కుపైగా 30 మంది విద్యార్థులు మార్కులు పొందారన్నారు. అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను సంజన 461,హిమ కిరణ్ 443,చైతన్య 442 బైపీసీలో 440 మార్కులకుగాను ఆయేషా 409,మనోజ్ 409 సీఈసీలో 500 మార్కులకుగాను పూజిత 453,ఆలియా 437,రవితేజ రెడ్డి 437 మార్కులు సాధించి సత్తా చాటారన్నారని కొనియాడారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధనకు కృషిచేసిన,కష్టపడిన విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పనిచేసి అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి,డీన్ పురుషోత్తం,అకాడమిక్ ఇంచార్జ్ శంకర్ యాదవ్,అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## పోలోపల్లి గ్రామంలో వెలసిన సరస్వతి పుత్రిక



**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో చిట్వేలి విద్యార్థిని అసమాన్యమైన ప్రతిభ కనబరిచి చిట్వేలి మండల కీర్తి ప్రతిష్టలు ఉన్నత స్థానానికి తీసుకువెళ్లారు పోలోపల్లి గ్రామానికి చెందిన పుల్లమ్మ రాజు కుమార్తె పండేటి పూజిత ఇంటర్మీడియట్లో 980 మార్కులు సాధించారు ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే గురువుల ప్రోద్వల్యం వల్ల తనకు ఇన్ని మార్కులు రావడం జరిగిందని ఆమె తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత చదువులకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడుతానని ఆమె తెలియజేశారు తండ్రి పుల్లమ్మ రాజు మాట్లాడుతూ పిల్లలను చదువుకునేటప్పుడు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వారికి తల్లిదండ్రుల కష్టపడే విధానాన్ని తెలియజేయాలని తల్లి తండ్రి ఎంతో కష్టపడితే పిల్లలను చదివిస్తారని విషయాన్ని తెలిసినప్పుడు వారిలో మరింత పట్టుదల పెరుగుతుందని హార్డ్ వర్క్ క్రమశిక్షణ పిల్లలకు అలవాటు చేయాలని తన కుమార్తెకు మార్కులు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మదర్ థెరిస్సా ఆశయాలకు అనుగుణంగా హెల్పింగ్ మైండ్స్ సేవలు

**- ప్రముఖ సినీనటుడు షఫీ ప్రశంసలు**

**- కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్ష**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదర్ థెరిస్సా ఆశయాలకు అనుగుణంగా హెల్పింగ్ మైండ్స్ సేవలు కొనసాగుతున్నాయని,అనతి కాలంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు ప్రశంసనీయమని సినీ నటుడు షఫీ పేర్కొన్నారు. హెల్పింగ్ మైండ్స్ 12 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మదనపల్లికి విచ్చేసిన సినీనటుడు షఫీ మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, హెల్పింగ్ మైండ్స్ ఫుడ్ బ్యాంకును సందర్శించి ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచారు. తదనంతరం శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 12 సంవత్సరాల నుండి ఎన్నో సేవాకార్యక్రమాలు చేపడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్రవేసుకున్న హెల్పింగ్ మైండ్స్ సేవలను కొనియాడారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుంటూ పలువురికి ఆదర్శంగా ఉండాలని మదనపల్లికి రావడం తనకు చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కరోనా మృతదేహాలు అంతక్రియలు మరియు అనాధ మృతదేహాల అంత్యక్రియలు నిర్వహించిన బృందానికి శాలువాతో సత్కరించి,మొమెంటోలతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నటుడు షఫీని హెల్పింగ్ మైండ్స్ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బకర్ సిద్ధిఖ్ మాట్లాడుతూ నా నుండి మన అనుకొని తమ సంస్థ సభ్యుల కృషివల్లే ఇదంతా సాధ్యమైందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో శ్రీవికాస్ జూనియర్ కళాశాల ప్రభంజనం

– బైపిసిలో ఎస్.చేతన 989 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడోర్యాంక్ – కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ ఇ.శివశంకర్





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మదనపల్లి పట్టణంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ ఇ.శివశంకర్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు.ముఖ్యంగా ద్వితీయ సంవత్సరం బైపిసిలో 1000 మార్కులకుగాను ఎస్.చేతన 989 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు,అన్నమయ్య జిల్లాలో మొదటి ర్యాంకు కైవసం చేసు కోవడం ఆనందంగా ఉందన్నారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకుగాను సోఫియా 971 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపిసిలో 470 మార్కులకుగాను స్టాన్లీ 462 మార్కులు,బైపీసీలో 440 మార్కులగాను లిఖీత శ్రీ 421 ,సీఈసీలో 500 మార్కులకుగాను అబు హురేరా 469 మార్కులు సాధించిసత్తాచాటారన్నారు.ఎంపీసీ,బైపిసిగ్రూపులలో50 మందికిపైగా విద్యార్థులు 400 ఆపై మార్కులు సాధించారన్నారు. కళాశాలను స్థాపించిన తొలి ఏడాదిలోనే ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు,సహకరించినఅధ్యాపకులు,వారితల్లిదండ్రులకు పేరు పేరునాకృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు.ఇదేస్ఫూర్తితో భవి ష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టంచేశారు.సాధారణ ఫీజులతోనే అత్యుత్తమ విద్యాబోధన చేయడం మాకళాశాలప్రత్యేకతఅన్నారు.కళాశాల అధ్యాపకులు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కలిచెట్ల రెడ్డి గణేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూ యెన్ఎక్స్ అండ్‌పై స్క్వేర్ టెక్నాలజీస్‌తో మిట్స్ అవగాహన ఒప్పందం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) క్యూ యెన్ఎక్స్ అండ్‌పై స్క్వేర్ టెక్నాల జీస్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ అన్నారు. విద్యార్థులలోను అధ్యాపకులలో సాంకేతికత,పరిశోధన నైపుణ్య అభివృద్ధి చేయుటకు కృషి చేయ నున్నట్లు ఆయన అన్నారు.ఎంబెడెడ్ సిస్టమ్స్ ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ డొమైన్‌లలో ఆవి ష్కరణలను పెంపొందించడం,పరిశోధన అభివృద్ధి, పరిశ్రమ-ఆధారిత శిక్షణా కార్యక్ర మాలు అధునాతన సాంకేతిక చొరవలలో ప్రభావ వంతమైన అవకాశాలను సృష్టించే భాగస్వామ్య దృష్టితో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అవగాహన ఒప్పం దం అత్యాధునిక ప్రాజెక్టులు,జ్ఞాన మార్పిడి,ఇంటర్న్‌షిప్‌లు విద్యార్థులకుఆచరణాత్మకఅభ్యాస అనుభ వాలలోఉమ్మడిప్రయత్నాలకుమార్గం సుగమ ం చేస్తుంది, తద్వారా విద్యాసంస్థ పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో క్యూ యెన్ఎక్స్ అండ్‌పైస్క్వేర్‌టెక్నాలజీస్ టెక్నాల జీస్‌మిట్స్ ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. వారు ఎంబెడెడ్ఆటోమోటివ్‌రంగాలలో భవిష్యత్తు నుదృష్టిలోఉంచుకునేఆవిష్కరణలను నడిపిం చడానికితమనిబద్ధతను పునరుద్ఘాటించారు.

# క్షేత్రస్థాయిలో పరిష్కారం కానీ దరఖాస్తులు



**పీలేరు మేజర్ న్యూస్ :** జిల్లా అధికారుల నుండి పరిష్కార నిమిత్తం వచ్చే దరఖాస్తులు అన్ని క్షేత్రస్థాయిలో ఉండిపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వ శాఖలలో రెవిన్యూ శాఖ ప్రధానమైనది. భూములకు సంబంధించి డీకేటి పట్టాలు ఇంటి స్థల పట్టాలు, భూసేకరణ, పట్టా పాసుపుస్తకం, మోటేషన్, వన్ బి, అడంగల్ ,పాసు పుస్తకాలలో విస్తీర్ణము, పేరు మార్పులు, పుంజ నుండి నంజగా నంజ నుండి పుంజగా సర్వే అయిన తర్వాత వాటిని రికార్డులలో ఎక్కించకపోవడం ,పట్టాదారు చనిపోతే ఆ నెంబర్లను హక్కుదారుల పేర్లతో మార్పు చేయకపోవడం, కొత్త ఓటర్ల నమోదు, కుటుంబ సభ్యుల సర్టిఫికెట్, ఆదాయ ధ్రువకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రము, మంజూరు ప్రధానమైనవి. ఈ పనులన్నీ మండల రెవెన్యూ అధికారి పరిధిలో ఉంటాయి. మండల రెవెన్యూ అధికారి రెవిన్యూ ఇన్స్పెక్టర్ కి పంపడం రెవెన్యూ ఇన్స్పెక్టర్ విఆర్ఓకి పంపడం ఆ తరువాత విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి వివరాలు సేకరించి రాసి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి, మరియు తాసిల్దార్ కి సమర్పించాల్సి ఉంది. అయితే వీఆర్వో వాటిని తన కార్యాలయంలో ఉంచుకుంటారు. దరఖాస్తుదారుడు పదేపదే తన సమస్య వీఆర్వోదగ్గర ఉందని తెలిసి పదేపదే తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న స్పందించని కారణంగా దరఖాస్తులన్నీ క్షేత్రస్థాయిలో ఉండిపోతున్నాయి . దీనికి తోడు ప్రతి సోమవారం ప్రభుత్వం గ్రీవెన్స్ డే ఏర్పాటు చేసింది అర్జీదారులు అర్జీలు సమర్పించిన తర్వాత రసీదులు కూడా ఇచ్చి పంపుతున్నారు. అంతటితో జిల్లా అధికారి తన పని అయిపోయిం దని భావిస్తాడు. అయితే కిందిస్థాయి నుండి వచ్చే దరఖాస్తులను కిందిస్థాయి అధికారులు వీఆర్వో ,ఆర్ఐ వాటిని పరిష్కరించడం లేదు. అనే విషయాన్ని అధికారులకు తెలిసిన పట్టించుకోని కారణంగా క్షేత్రస్థాయిలోనే సమస్యలన్నీ ఉండిపోతున్నాయి.ఇలాంటి సమస్యలే ఎంపీడీవో కార్యాలయాలలో కూడా వస్తున్నాయి. ఈ క్షేత్రస్థాయిలో ఉన్న రైతుల సమస్యలను జిల్లా అధికారులు స్పందించాల్సి ఉంది.

# మదనపల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.యస్.మహేంద్ర

– శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు,సిబ్బంది



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి నూతన డిఎస్పిగా ఎస్.యస్.మహేంద్ర శనివారం బాధ్యతలుస్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలు కాపాడటానికి అధిక ప్రాధాన్య తనివ్వడం జరుగుతుందన్నారు.చట్ట వ్యతిరేకమైన కార్య కలాపాల పట్ల కఠినంగా చర్యలు తీసు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో మదనపల్లిలో పనిచేస్తున్న డిఎస్పి కొండయ్య నాయుడు సీఐడీకి బదిలీ కావ డంతో ఆ స్థానంలో విజయవాడ నుంచి బదిలీపై మదనపల్లి డిఎస్పిగా ఎస్.మహేంద్ర బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది డియస్పికి శుభాకాంక్షలు తెలిపారు

# కరెంటు కోతతో తల్లడిల్లుతున్న జిల్లా వాసులు



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** కరెంటు కోతతో అన్నమయ్య జిల్లా వాసులు తల్లడిల్లుతున్నారు రైతులకు ఇస్తున్న త్రీఫేస్ కరెంటు కోతతో రైతులు పంపు షెడ్లు వద్దనే పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధితులు తీసుకున్న తర్వాత 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ నిరంతరమైన సరఫరా చేస్తామన్నారు. ప్రస్తుతం 7 గంటల రైతులకు విద్యుత్ ఇస్తున్నారు. ఇందులో కూడా అరగంట మూడుసార్లు కోత విధిస్తున్నారు. ఒక వారంలో రాత్రి 4 గంటల నుండి 11 గంటల వరకు మరొక వారంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా చేస్తున్నారు. ప్రతి శనివారం మరమ్మత్తులు పేరుతో రెండు మూడు గంటలు కోత విధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వస్తే రైతులు బాగుపడతామని కరెంటు కోతలు ఉండవని భావించారు. అయితే ఇందుకు విరుద్ధంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. చెరువులు కుంటలు ఎండిపోయాయి. బోరుబావులలోనీటిమట్టం తగ్గింది. జిల్లాలో సుమారు లక్ష ఎకరాలలో వరి సాగు చేశారు. ఈ నెల ఆఖరిలోగా పంట చేతికి రానుంది. వచ్చే నెల నుండి రైతులు 20 శాతం మాత్రమే విద్యుత్ వినియోగిస్తారు. పాడి పశువుల పోషణ నిమిత్తం గడ్డి విత్తనాలు వేసుకుంటారు వాటికి మాత్రమే విద్యుత్ వినియోగిస్తారు. ప్రభుత్వ ప్రైవేటు వైద్యశాలలలో రోగులబాధ చెప్పనలివికాదు.రాత్రివేళల్లోకరెంటు కోత దోమ మోతతో చిన్న బిడ్డలు గర్భిణీలు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలో కూలర్లు ఏసీలు పనిచేయకపోతే ఆరు బయట ప్రాంతాలలో మిద్దెల పైన మేడల పైన నిద్రిస్తున్నారు. ఆరుబయట పడుకోవడంతో ఇండ్లలో దొంగలు పడే అవకాశం ఉంది. విద్యుత్ శాఖ మంత్రి అధికారులు కరెంటు కోతను నివారించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

# సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు

రాయచోటిలో శ్రీ జ్ఞానాంబికా ప్రభంజనం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలును రాయచోటిలోని శ్రీ జ్ఞానాంబికా జూనియర్‌కళాశాల విద్యార్థులు సాధించారు. కళాశాల ప్రారంభ తొలి ఏడాదిలోనే ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.ఈ కళాశాల నందు ఫలితాలు సాధించిన వారి వివరాలను కరెస్పాండెంట్ లు సరెడ్డి రాజారెడ్డి, చెన్నారెడ్డి లు వివరించారు.బైపిసి గ్రూపునకు చెందిన బుక్కే సుందరి 440 కి 420 మార్కులు, జె పల్లవి 440 మార్కులకు 419, ఎస్ హాజీరా భాను 440 మార్కులకు 404 మార్కులు సాధించారు. ఈ కళాశాల విద్యార్థులు ఎంపిసి గ్రూపులో100 శాతం, బై పి సి గ్రూపు లో 98 శాతం ఫలితాలు సాధించి అందరిచేత శభాష్ అనిపించుకున్నారు.







# బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి

### బండలాగుడు పోటీలను తిలకించేందుకు భారీగా హాజరైన ప్రజలు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 31 వ వార్షిక తిరుణాల మహోత్సవం సందర్భంగా శనివారం రాయచోటి పట్టణం బొట్లచెరువు గ్రామంలో ఏర్పాటుచేసిన ఎడ్ల బండలాగుడు పోటీలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆంజనేయ స్వామి గుడిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు అర్చక స్వాములు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎడ్లబండలాగుడు పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన బండ లాగుడు పోటీలుచూపరులనుఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాయచోటి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రికిఘనంగాఆత్మీయస్వాగతం పలికిశాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేటలోని ఎగువ బస్సు నాయుడు గారి పల్లి లో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి మరియు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆకు పూజ వడమాల పూజలు ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి రుక్మిణి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పెద్ద ఎత్తున మహిళలు భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి హనుమాన్ చాలీసా పాటించారు.

# సమాజ సేవలతోనే అసలైన ఆత్మసంతృప్తి లభిస్తుంది

### - ఏబిసి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

### - చైతన్య సర్వీస్ సొసైటీ నందు అన్నప్రసాద వితరణ

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** చైతన్య సర్వీస్ సొసైటీ నందు ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ఆనంద వృద్ధాశ్రమంలో పిల్లలు మరియు వృద్దులకు ఏబిసి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శని వారం తమ మామ రేణిగుంట సుబ్రహ్మణ్యం ఆచారి జ్ఞాపకార్థం తన సతీమణి సుజాతతో కలిసి విద్యార్థులకు వృద్ధులకు భోజనాలు వడ్డించారు. అలాగే వారి మధ్య వారు భోజనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ తమ మామ అం దించిన సేవా కార్యక్రమాలను అన్నదాన కార్యక్రమం ద్వారా స్మరించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా చైతన్య సర్వీస్ సొసైటీలో కల్మషం మెరుగని చిన్నారి బాలబాలికలకు, జీవితాన్ని అవపోసన పట్టిన వృద్ధులకు ఒకపూట నాణ్యమైన భోజనం అందించడం సంతృప్తి కలిగించిందన్నారు. అంతే కాకుండా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ మానవతా దృక్పథంతో లాభాపేక్ష లేకుండా చిన్నారి బాలబాలికలకు విద్యను అందిస్తూ,వృద్ధులకు ఆశ్రయం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందుకుగాను తమవంతు సహాయ,సహకారాలు అందిసామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.




# తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్రలు

### - భూమన కరుణాకర్ రెడ్డి హిందువులకు క్షమాపణకు చెప్పాలి - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** తిరుమల పవిత్రతను దెబ్బతీసేం దుకు వైఎస్ఆర్సిపి కుట్రలు పన్నుతోందని అందులో భాగంగానే టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమలకు సంబంధించిన గోవులు మృతి చెందాయని అసత్య ప్రచారం మొదలు పెట్టారని టిడిపి రాజంపేట పార్లమెంట్అధికారప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు. శనివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని,మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. అదో నల్లరాయి,దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వర స్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం,డెలివరీ సమయంలో,వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యు వాత పడుతుంటాయని,ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుం దని,ప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగిందన్నారు. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు,ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతోందన్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయాలనడం అర్థరహితమన్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదన్నారు. లేగదూడలను పసిబిడ్డలుగా భావిస్తూ గోశాల సిబ్బంది సేవలందిస్తున్నారని వివరించారు. గతంలో కరుణాకర్ రెడ్డి అవినీతి,అక్రమాలతో టీటీడీ ఖజానాను దారిమళ్ళించి కమిషన్లు కొట్టేశారన్నారు. టికెట్లు,లడ్డూలను అమ్ముకున్న నీచ చరిత్ర వారిదని విమర్శిం చారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొడలుగా మార్చి కుట్ర చేసింది,టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడుగా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా అని సూటిగా ప్రశ్నిం చారు. చేసిన తప్పుడు పనులకు విధుల దూరం అయిన హరనాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టీటీడీపై తప్పుడు ప్రచారాలు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత విద్వే షాలు రెచ్చగొడుతున్నందుకు,టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విమర్శించారు. తిరుమల శ్రీవారిపై రాజకీయాలు చేయా లను చూస్తే పుట్టగతులు ఉండవన్నారు. ఇందుకు 2024 ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా మాజీ సీఎం జగన్,వైసిపి నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకుసహకరించాలనిహితవుపలికారు. తిరుమలపవిత్రతను కాపాడేం దుకు సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలోటిడిపినాయకులు రాజన్న,ప్రతాప్,దుబ్బిగాళ్లభాస్కర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### - సిపిఐ,కాంగ్రెస్,విసికె పార్టీల నిరసన




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ప్రతిపక్షాలు సూచించిన సవరణలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా,పార్లమెంటు ఉభయ సభలను బుల్డోజ్ చేసి అర్ధరాత్రి సమయంలో వివాదాస్పద వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును మోడీ ప్రభుత్వం ఆమోదింప చేసుకున్న తీరును నిరసిస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శనివారం బి.కొత్తకోట స్థానిక జ్యోతీ చౌక్ నందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ,విసీకే పార్టీలు మరియు మైనార్టీ సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం రద్దుచేయాలని,రాజ్యాంగాన్ని,మత సామరస్యాన్ని కాపాడుకోవాలని, హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలని,బిజెపి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ఫాసిస్టు విధానాలు నశించాలని,బిల్లుకు మద్దతునిచ్చిన టిడిపి,జనసేన పార్టీల అవకాశవాద మతోన్మాద విధానాలు నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.కృష్ణప్ప,విసీకే పార్టీ నాయకులు ఎస్.సచిన్ లు మాట్లాడుతూ మైనార్టీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న బిజెపి దేశాన్ని మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నాలు చేస్తున్నదని,విభజించు పాలించు విధానాన్ని అనుసరిస్తూ మైనార్టీ వ్యతిరేక రాజకీయాలను అవలంబిస్తున్నదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ అనుంగులైన బడా గుత్తేదారుల కోసం భూ సేకరణయే లక్ష్యంగా సాగే ప్రయత్నమే వక్ఫ్ సవరణ బిల్లు అని అన్నారు. 2024 ఎన్నికల్లో మోడీ చేసిన అబ్ కీ బార్-చార్ సౌ పార్ అన్న నినాదం నవ్వులాటగా మారి బిజెపి సీట్ల సంఖ్య 240కి తగ్గిందని,ఈసారి ఎలాగైనా నెగ్గడానికి దేశంలోని ప్రజలను విభజన చేసే కుట్రలకు ఆర్ఎస్ఎస్,బిజెపిలు పాల్పడుతున్నాయని ఆవేదన చెందారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు యస్.బషీర్ ఖాన్,ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్ లు మాట్లాడుతూ రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు,పౌర హక్కులకు హామీ నిచ్చే నిబంధనలకు విఘాతం కలిగిస్తూ మైనార్టీలు లక్ష్యంగా అమలవుతున్న విధానాలను ప్రజలందరూ ఎండగట్టాలని,ఎన్నికల ముందు దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని తుంగలో తొక్కి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు చర్చించుకోకుండా పక్కదారి పట్టించడం కోసమే ఇలాంటి మతపరమైన విధానాలను మోడీ సర్కార్ అవలంబిస్తున్నదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండకిందపల్లి కృష్ణారెడ్డి,మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్.అమీర్ భాష,బాస్ మరియు వీసీకే పార్టీ నాయకులు సింగన్న,మాధవ,గంగాద్రి,మోహన,మైనార్టీ యువ నాయకులు తబ్బు,సిపిఐ మండల నాయకులు ఎం.అష్రఫ్ అల్లి,ఎస్.తంబయ్య శెట్టి,పి.నారాయణస్వామి,ఎం.గంగులప్ప,రామచంద్ర,హబీబ్,షఫీ,శంకర,ఉత్తన్న,సావిత్రమ్మ,కిట్టన్న,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో తిరుగులేని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల



- అభినందించిన ప్రిన్సిపాల్ ఎన్.కృష్ణారెడ్డి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ – 2025 ఫలితాల్లో మదనపల్లె పట్టణంలోని శ్రీ కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు తిరుగులేని విజయం సాధించారు.ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసీలో 1000 మార్కులకుగాను ఏ.వెంకట సాయి దీపక్ 989,సాయి సుదీక్ష 984,సుఫియాన్ 984,కావ్య శ్రీ 983,స్పందన 973 మార్కుల సాధించగా,బైపీసీలో 1000 మార్కులకుగాను హరిత 989,జాహ్నవి 986, ఎంఈసిలో లావణ్య 941,మదన్ మోహన్ 937, నవ్యశ్రీ 897 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను హాసిని 462,భరత్ కుమార్ 462,మహతి 461,మధురాణి 461,జ్యోతి స్వరూప్ రెడ్డి 461,నిఖిల్ చక్ర 460 బైపీసీలో 440 మార్కులకుగాను హప్సా కౌసర్ 429,అర్పియా జైనబ్ 423,మహమ్మద్ అష్రఫ్ 423,సీఈసీలో 500 మార్కులగాను ప్రియా 477,మోక్షిత 459,పవిత్ర 445 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు,సహకరించిన అధ్యాపకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ప్రతి ఏడాది తమ కళాశాల ఇంటర్మీడియట్ నందు అద్భుత ఫలితాలు సాధిస్తుండడం గర్వంగా ఉందన్నారు.

# ఉపాధి కార్మికుల సమస్యల వెంటనే పరిష్కరించాలి : సిఐటియు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు రాఘవ రాజు పురం, పంచాయతీలో కాలవపనులను, ఉపాధి కార్మికులు చేస్తున్న పనులను సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్ శనివారం ఉదయం జరుగుతున్న పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలల నుండి కూలి డబ్బులు పడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వారం వారం కూలి మస్టర్ అమౌంట్ ని ఇవ్వాల్సి ఉండని కూటమి ప్రభుత్వంలో సక్రమంగా కూలి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. తూర్పు పల్లె ఉపాధి హామీ కార్మికులకు మూడు నెలల నుండి కూలి డబ్బులు రాకపోవడంతో ఐదు కిలోమీటర్ల పైగా ఉన్న పని ప్రాంతానికి కనీసం ఆటో చార్జీ పెట్టుకునే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికాలంలో ఇవ్వాల్సిన 30% ఇన్సెంటివ్ ఇవ్వడం లేదన్నారు. వేడిని తట్టుకోవ దానికి, నీరసం ఉపశమనం కోసం మజ్జిగ ఓరాసన్ సరఫరా గత ప్రభుత్వంలోనే నిలిపివేశారన్నారు. పని ప్రదేశంలో మంచినీళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పలుగు, పార గోలెం కూలీలే తెచ్చుకోవాల్సి వస్తుందని. దాని తరుగుదల పెట్టబడి బాడుగలు గతంలో కూలి మస్టర్లో కలిపి ఇచ్చే వారిని ఇప్పుడు దాన్ని అమలు చేయలేదన్నారు. అందరి దగ్గర పరికరాలు లేవన్నారు. బాడుగకు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. పనిముట్లు ప్రభుత్వం సమకూర్చడం లేదన్నారు. వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలన్నారు. కనీసం పని ప్రదేశాల్లో దెబ్బలు తగిలితే ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయడం లేదన్నారు. వందరోజుల పని కుటుంబంలో కనీసం నెలరోజులు కూడా రావడం లేదన్నారు. వంద రోజులు పని ఒక మనిషికి మాత్రం కాదని ఒక కుటుంబాన్ని కల్పిస్తున్నారని కనీసం 2 వందల రోజులకి పని దినాలు పెంచాలన్నారు. రోజు కూలి 250 కంటే ఎక్కడ ఎక్కువ రాలేదన్నారు. ధరలకు అనుగుణంగా రోజు కూలి కనీసం 6 వందలు ఇవ్వాలన్నారు. కేరళ లో సిపిఎం వామపక్ష ప్రభుత్వం 6 వందలు ఇస్తున్నారని గుర్తు చేశారు.ఈ కూలి పనులకు, అధికంగా దళితులు గిరిజనులు ఆఖరికి అగ్రవర్ణ పేద మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. మేటికీ రెండు రూపాయలు కమిషనర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వలసల నివారణకు కరువు నివారణకు 2005లో ఉపాధి హామీ చట్టాన్ని గతంలో వామపక్షాలు సిపిఎం పోరాట ఫలితంగా వచ్చిందని తెలిపారు. పాలక పార్టీలు కాంగ్రెస్ బిజెపి భూస్వామ్య పార్టీలు వ్యతిరేకించాయన్నారు. తమ భూస్వాములు పొలాల్లోకి కూలీలు రారని ఆందోళన చెందే వ్యతిరేకించారన్నారు. కరువు ప్రాంతాల్లో ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని లేకుంటే వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గించి ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఎత్తివేయాలని కుట్ర జరుగుతుందని వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాడి నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

- కళాశాల కరస్పాండెంట్ యస్.మహేశ్వర్ రెడ్డి హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణంలోని కదిరి రోడ్డు నందు గల శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కరెస్పాండెంట్ యస్.మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఆర్.మల్లికార్జున, డైరెక్టర్ నాగిరెడ్డి మరియు ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థులు,అధ్యాపక బృందంతో కలిసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్లతో కలిసి కరస్పాండెంట్ ఎస్.మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ ఖ్యాతిని ఇనుమడింప చేశారని పేర్కొన్నారు.ఇందులో ముఖ్యంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ నందు కె.అనిల్ కుమార్ 1000 మార్కులకుగాను 981,ఎన్.మౌనిక 980 మార్కులు,జ్ఞానప్రియ 980,సి.రెడ్డి లోకేష్ 980 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు.అలాగే సీనియర్ ఇంటర్ బైపీసీ నందు జి.అమృత నందిని 1000 మార్కులకుగాను 946, బి.నందిని 924 మార్కులు సాధించగా,సీనియర్ ఇంటర్ ఎంఈసీలో జి.యక్షిత1000కి 979 మార్కులు,సీనియర్ ఇంటర్ సిఈసీలో సి.గురు చరణ్ 1000కి 967 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీలో పి.గంగోత్రి 470కి 462 మార్కులు సాధించగా, డి.దక్షిత 460,బి.జయ హర్షిత 459,కె.భానుతేజ 456మార్కులుసాధించారు.అదేక్రమంలో జూనియర్ ఇంటర్ బైపీసీ నందు కె.అనూష 440కి 419 మార్కులు,ఎం.పద్మప్రియ 414,కె.షణ్ముఖ ప్రియా 414 మార్కులతో అగ్రగామిగా నిలిచారు. జూనియర్ ఇంటర్ సీఈసీ నందు కె.రెడ్డిభాను 500కు 460 మార్కులు,ఆర్.అనిత 423 మార్కులు సాధించారన్నారు.ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థిని,విద్యార్థులకు,సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు,నాణ్యమైన విద్యాబోధన చేసిన అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని ఆయన వెల్లడించారు.

# అట్టహాసంగా తపస్య పాఠశాల స్నాతకోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన వేంపల్లి అబ్దుల్ ఖాదర్
- అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**కలికిరి,మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,కలికిరి పట్టణంలోని తపస్యా విద్యా సంస్థ నందు ప్రిన్సిపల్ రామాంజుల నాయుడు ఆధ్వర్యంలో స్నాతకోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేంపల్లి అబ్దుల్ ఖాదర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఓర్పు, క్రమ శిక్షణ,పట్టుదల ప్రతి ఒక్క విద్యార్థి కలిగి ఉండాలన్నారు.అవరోధాలను అధిగమిస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునని సూచించారు.అనంతరం పిల్లలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.కరస్పాండెంట్ రామాంజులు నాయుడు పిల్లలనుసత్కరించి,సర్టిఫికెట్లనుప్రదానం చేశారు.ఇందులో భాగంగా క్యాంపస్ ఇంచార్జ్ శివప్రసాద్ అబ్దుల్ ఖాదర్ ను శాలువాతో సత్కరించారు.ఈ స్నాతకోత్సవం కార్యక్రమానికి తల్లిదండ్రులను ఆహ్వానించి,వారి సమక్షంలో వారి వారి పిల్లల యొక్క సర్టిఫికెట్లను,మోమెంటోలను తల్లిదండ్రులకు అంద జేయడంజరిగింది.అనంతరం విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి.కార్యక్రమంలోపాఠశాలలోనిఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,బోధనేతర సిబ్బంది పాల్గొని,జయప్రదం చేశారు.

# నందలూరును పారిశ్రామికంగా అభివృద్ధి చేయండి



**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు కడప జిల్లా లోని ఒంటిమిట్ట శ్రీ సీతా రాములవారి కళ్యాణము వచ్చిన సందర్భంగా ఆయనను అందులో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు తెలియజేయడమైనది అని అన్నారు. ఆయన తో పాటుగా పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు ఎద్దుల విజయసాగర్ లు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ మేధా విజయభేరి

**పీలేరు మేజర్న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ జూనియర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణానికి చెందిన శ్రీ మేధా జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ఘనపరిచారు. సీనియర్ ఎంపీసీ వెయ్యి మార్కులకు గాను 986 మార్కులతో ఎస్.ఎం. కేతన ప్రథమ స్థానంలోనూ, షేక్ మహారాజ్ 980 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను జి వినోష్, 448 మార్కులతో ప్రథమ స్థానంలోనూ, వైస్ సంజన 442 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ లోకేష్ బాబు తెలిపారు. ఈ కళాశాలను 2015లో స్థాపించామని గత 10 సంవత్సరాలుగాఎంతోమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి డాక్టర్లుగా , ఇంజనీర్లుగా, ఉన్నారని గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షలలో పాసై ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని కళాశాల డైరెక్టర్ వై సంజీవ తెలిపారు





## పార్ట్ టైం టీచర్ల సమస్యలు పరిష్కారం చేయండి

### -రాష్ట్రమంత్రికి విన్నపాలు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆర్ట్స్, క్రాఫ్ట్, పి.ఈటి, సంగీతం మరి కొన్ని విభాగాల్లో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్ల సమస్యల పైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హాజీ మలింగ్ మండల కేంద్రమైన సిద్ధవటం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 500 మంది పార్ట్ టైం టీచర్లుగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో విధులు నిర్వహిస్తున్నారని సిద్ధవటం మండలంలో భాకరాపేట, బెటాలియన్,టక్కోలి తదితర గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించామని గత 13 సంవత్సరాలుగా జడ్పీహెచ్ హైస్కూల్లో కాంట్రాక్ట్ పద్ధతితో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్నామని మొదటినుండి తక్కువ వేతనంతో పనిచేస్తూ కుటుంబ పోషణ బరువై ఇబ్బందులు పడుతున్నామని పార్ట్ టైం పదాన్ని తొలగించి ఒకేషనల్ టీచర్లుగా పేరు మార్చి తమకు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఓబులేసు పాల్గొన్నారు

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం



**సిద్ధవటం మేజర్ న్యూస్:** రాజంపేట ఆర్ అండ్ బి బంగాళాలో శనివారం సాయంత్రం జరిగిన మండల పార్టీ అధ్యక్షులు, మండల క్లస్టర్ ఇంచార్జీలు, మీటింగ్‌కు హాజరైన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , మరియు ఎమ్మెల్సీ దీపక్ రెడ్డికి మండల సమస్యలను వినతి పత్రం అందజేయడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తెలిపారు మరియు క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు (దశ) వారు మాట్లాడుతూ మండలంలోని నాయకులు కార్యకర్తలు వారి యొక్క సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి కాడే శ్రీనివాస్ నాయుడు , నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు, డాక్టర్ వీరభద్రుడు, యువ నాయకులు, ప్రతాప్ నాయుడు, వీరనాల రామచంద్ర, హరి, తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర మంత్రులను కలిసిన బిజెపి అన్నమయ్య జిల్లా నేతలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో శనివారం జరిగిన డిడి ఆర్సి సమావేశానికి హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లను అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు డాక్టర్ పాలగిరి శ్రీనివాస కుమార్ రాజు,వెంకటరామరాజు,రమణ గౌడ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు అన్నమయ్య జిల్లాలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి రాయచోటి నియోజకవర్గంలో తాగునీటి సమస్య,సాగునీటి సమస్య తదితర అంశాల పైన చర్చించారు.



# ఊళ్లో దొంగలు పడ్డారు

**-రాత్రి పూట దొంగతనంగా టిప్పర్లతో కంకర తరలింపు**
**-దోపిడిలు చేయండని లోకేష్ రెడ్ బుక్‌లో ఉందా?**
**-క్రషర్ల యాజమానుల నుంచి డబ్బులు వసూలు**
**-చంద్రబాబు, లోకేష్ పేర్లు చెప్పి మంత్రి దందాలు**
**-మంత్రిపై వస్తున్న అభియోగాలపై సిఎం సమాధానం చెప్పాలి**
**-మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి**




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**రాయచోటి పట్టణంలో రాజకీయ దొంగలు పడ్డారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల కాలంలో రాజకీయ నాయకులు దొంగ తనాలకు పాల్పడటం ఎన్నడూ చూడలేదన్నారు. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి కడప జిల్లాలోని ఒంటిమిట్ట లో రాములోళ్ల కళ్యాణానికి వచ్చిన సందర్భంగా జెసిబి, టిప్పర్లతో దొంగతనంగా కంకరను దోచుకెళ్లారన్నారు. అనంతరం సమాచారం తెలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఒక జెసిబిని, ఒక టిప్పర్ ను పోలీసు స్టేషన్లో అప్పగించి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గంట వ్యవధిలో స్టేషన్లో ఉన్న జెసిబి, టిప్పర్లు మాయం అయినట్ల ఆయన తెలిపారు. రాజకీయ నాయకులు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి పో లీసులను వాడుకుంటున్నారన్నారు. పోలీసులు ఒక పార్టీకి కొమ్ముకాస్తే సమాజంలో ఎటువంటి ప్రభావం పడుతుందో అర్థం చేసుకోవాలని పోలీసులకు సూచించారు. గడిచిన 10 నెలల్లో ఈ దొంగల బ్యాచ్ ను చంద్రబాబ నాయుడు ప్రజల్లో వదిలారంటే ఆయన పాలనలో పస తగ్గిందా లేక వాళ్లను వదిలేశారా అని ప్రశ్నించారు. నాపైన ఎన్ని కేసులు పెట్టుకున్న భయపడేది లేదన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం పంచుకుంటున్నానన్నారు. దోపిడీలు చేయనుని లోకేష్ రెడ్ బుక్ ఉందా అని ప్రశ్నించారు. గడిచిన నాలుగు నెలల్లో నియోజక వర్గంలోని అన్ని క్రషర్ యాజమానుల నుంచి డబ్బులు వసూలుచేశారన్నారు. భూములు చదును చేసుకునేందుకు మట్టిని తోలుకోవాలంటే టిడిపి నేతలకు కప్పం కట్టాల్సిందేనన్నారు. ఎర్రచందనం రవాణా చేస్తున్నది నీ బ్యాచ్ కాదా అని ప్రశ్నించారు. కడప జిల్లాలో డబ్బులు వసూలు చేయడానికి ఇద్దరిని ఏర్పా టు చేసి ప్రతి నెల 5వ తేదీన డబ్బులు రాబట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రతి పనికి చంద్రబాబు, లోకేష్ సమ్మతి ఉందని మీవాళ్లే బహిరంగంగా చెబుతున్నారన్నారు. క్రషర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని విడుదల రజనిపై కేసులు పెట్టారన్నారు. సాక్ష్యత్తు మంత్రి రాయచోటిలో వసూలు చేస్తున్నారంటే ఇంటెలిజెన్స్ పెయిల్ అయిందా అని ప్రశ్నించారు. గతంలో టిడిపి హయాంలో ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పులు చేస్తే తొలగించేవారన్నారు. 2029లో జగన్ సిఎం అవుతారని ఒక్కొక్కరి తాటా తీస్తామన్నారు. బొక్కలో ఉన్నా కూడా వదిలే ప్రసక్తి లేదన్నారు. పోలీసులపై అపారమన నమ్మకం ఉందని తప్పులు చేయరాదని సూచించారు. ఒక పోలీసుని అడ్డం పెట్టుకుని జూదం ఆడిస్తున్నారన్నారు. అతన్ని జిల్లా ఎస్పీ సస్పెండ్ చేసినా కూడా అతన్ని అందలం ఎక్కించి పనులు ఇచ్చారన్నారు. జూదంలో లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారన్నారు. మట్టి ముసుగులో ఎర్రచందనాన్ని తరలిస్తున్నారన్నారు. దమ్ము ఉంటే ఏ తప్పు చేశానో నిరూపించాల న్నారు. నేన చెప్పిన మాటల్లో తప్పులు ఉంటే బస్టాండులో నేలకు ముక్కు రాస్తాఅన్నారు. మంత్రిపై ఇన్ని అభియోగటేలు వస్తుంటే ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు.

## కమనీయం శ్రీ సీతారాముల వారి కళ్యాణం





**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని పోకనాటి వీధిలోని శ్రీరాముని ఆలయం నందు సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలకు శ్రీరామనవమినని పురస్కరించుకొని విశేష అలంకరణ చేసి సీతారాముల కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.అర్చకులు చేత వేద మంత్రాలు,శ్రీ రామ గోవింద నామస్మరణల నడుమ భక్తిశ్రద్ధలతో కళ్యాణ క్రతువును జరిగపించారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు,ప్రజలకు పోకనాటి వీధి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పోకనాటి వీధిలోని శ్రీరాముని ఆలయానికి చేరుకొని సీతారాముల కళ్యాణోత్సవం తిలకించారు.భక్తులకు స్వామివారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాజీ శాసనసభ్యులు రమేష్ కుమార్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు

### -ఎవరో మంత్రి పేరు చెప్పుకొని కంకర తోలితే మంత్రి కుటుంబ సభ్యుల పైన ఆరోపణలు చేయడం తగదు

**రామాపురం మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యుడు రమేష్ కుమార్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని స్థాయికితగ్గట్టు మాట్లాడడం లేదని రామాపురం మండల క్లస్టర్ ఇన్చార్జి రామకృష్ణ గౌడ్ మండల నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి సహదేవ రెడ్డి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ లు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి ఎవరో మంత్రి పేరు చెప్పి కంకర తోలారని మాజీ శాసనసభ్యుడు రమేష్ కుమార్ రెడ్డి మంత్రి కుటుంబ సభ్యులు పైన నీచమైన ఆరోపణలు చేయడం చాలా హేయమైన చర్యగా ఉందని వారు అన్నారు. మండిపల్లె కుటుంబం చిన్న వయసు నుండే రాజకీయాలకు వచ్చి 20 సంవత్సరాలు అధికారం లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తూరాజకీయం చేశారు కాబట్టి ఈరోజు శాసనసభ్యులుగా మంత్రిగా ఆయన పదవులు అలంకరించారు. ఇది ఓర్వలేక చేతగాని రాజకీయాలు చేసుకుని చేసుకొని రాజకీయాల్లో ఎదగలేక ఎదిగే వారి పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ నిందలు వేయడం సరికాదు. 2019 లో నీరు చెట్టు కింద పెండింగ్ బిల్లులను నీతో పాటు వైసీపీలోకి వచ్చిన కార్యకర్తలకు కూడా బిల్లులు మార్చి ఇచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. అలాంటి మంత్రి కుటుంబం పైన ఆరోపణలు చేయడం సరి కాదన్నారు.



# ప్రజా క్షేత్రంలో హుందాతనం, జవాబుదారీ తనం ఉండాలి

## -మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి ఇచ్చిన పిర్యాదుపై పోలీసు అధికారులు దర్యాప్తు జరిపించాలి

## -వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా క్షేత్రంలో హుందాతనం, జవాబుదారీ తనం ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిన్న నుంచి రాయచోటిలో జరుగుతున్న పరిణామాలు దురదృష్టకరమన్నారు.మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి కి చెందిన కాంపౌండ్ లో ఉన్న మెటీరియల్స్ ను అక్రమ తరలింపు సంఘటన చాలా బాధాకర మన్నారు.బాధ్యతమైన పదవులలో ఉన్నటువంటి సమయంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు తగు విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. రమేష్ కుమార్ రెడ్డి అంత క్లియర్ గా, అక్రమ తరలింపు ఆధారాల వీడియోలతో పోలీసులకు పిర్యాదు చేస్తే , పోలీసులు తగు చర్యలు తీసుకోకుండా వారిని వెంటనే అక్కడి నుంచి పంపించడం ఎంతవరకు సమంజసమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, రాజంపేట టి డి పి ఇంచార్జి సుగవాసి సుబ్రమణ్యం లు చేసిన ఆరోపణల మేరకు ప్రతిరోజూ రాయచోటి రింగ్ రోడ్డు గుండానే అటు సుండుపల్లె, ఇటు బహుదా, వీరబల్లె ల నుంచో ఇసుక టిప్పర్లు వెళ్ళడడం వాస్తవమా కాదా అని ఆయన ప్రశ్నించారు. వీటిపై విచారించి, సమాధానం చెప్పాలన్నారు.ఒక వేళ తెలుగుదేశం పార్టీ వారికి సంబంధం లేకపోతే మరి ఆ టిప్పర్లు ఎక్కడికి పోతున్నాయి జవాబు చెప్పే బాధ్యతా ఉందా లేదా అని అన్నారు.వందలాది టిప్పర్ల ఇసుక రేయింబవళ్లు విచ్చలవిడిగా పక్క రాష్ట్రాలకు తరలి వెల్లుచుండడం స్పష్టంగా కళ్లకు కనపడుతోందని, ఎంతోమంది ఆ వీడియో లను కూడా పంపించడం జరిగిందన్నారు. అది కూడా పెద్ద పెద్ద టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తుండడం రోజూ ప్రజల కంట కనపడు తుండడం వాస్తవమన్నారు. ప్రజా స్వామ్యంలో ఆరోపణలు వచ్చినప్పుడు తమ నిజాయితీని నిరూపించుకోవడానికి ప్రయత్నం చేయాలే కానీ ఎదురు దాడి చేసి, ఆ పదవికున్న గౌరవం లేకుండా మాట్లాడడం సరైన పరిణామం కాదన్నారు.ఒకప్పుడు తహసీల్దార్ కార్యాలయ స్థాయి ఉన్న రాయచోటిలో నియోజక వర్గ ప్రజల అదృష్టం కొద్దీ జిల్లా కేంద్రం కావడం, ఆర్ డి ఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఎస్ పి కార్యాలయాలు ఏర్పాటు కావడంతో ప్రజలకు అధికారులు దగ్గరగా పనిచేసే అవకాశం కల్గిందన్నారు.జిల్లా కేంద్రంగా విరజిల్లుతున్న రాయచోటిలో ప్రోటోకాల్ లేకుండా, ప్రభుత్వం అంటే లెక్కలేని తనంగా, మరి జిల్లా అధికారులు ఏమి ఆలోచనలు చేస్తున్నారో ఎటువంటి



భయాందోళనలు చెందుతున్నారో తెలియడం లేదు కానీ అధికారిక కార్యక్రమాలలో ప్రోటో కాల్ లేకుండా వేదికలపైకి ఎవరినంటే ఎవరినీ ఎక్కించి, ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటుంటే అధికారులు కనీసం ఇందుపై అడ్డుకోకపోవడం దురదృష్టకర మన్నారు. రాయచోటిలో తిరగనీయమని లాంటి మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజస మన్నారు.ప్రజా స్వామ్యంలో ఐదేళ్ల కొకసారి జరిగే ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన ఒక అవకాశం అది,తఅది ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే నని,రాచరికంలా వ్యవహరించేవిధంగా వుండకూడదని,ఇది ఎవరి సొంత జాగీరులు వుండవన్నారు. మహనీయులు డా బి ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ప్రకారం నడుస్తున్న దేశంలో ఒకరినొకరు బెదిరించి భయపెట్టించుకునే పరిస్థితులు వుండవన్నారు.అటువంటి వాటిని ప్రోత్సాహించే వారిని ఎవ్వరూ లెక్కచేయరన్నారు. గత 20 ఏళ్ల నుంచి నియోజక వర్గ ప్రజలను ప్రశాంత వాతావరణంలో జీవించేలా అలవాటు చేశామన్నారు. అడ్డగోలుగా మాట్లాడడం ఎదురు దాడులు చేయడం, హుందాలేని తనం పనులు నేర్చుకోవడం పెద్ద విద్య కాదని, అది చాలా సులువన్నారు. మంచితనంతో రేపటి తరం బాగోగుల కోసం ఆలోచనలు చేసి,ఫ్యాక్షన్ రాజకీయాలు, తుంటరి,అల్లరి రాజకీయాలను రూపుమాపడం కోసం కృషి చేశామన్నారు.దాన్ని ఇంకో రకంగా అలుసుగా తీసుకోని , తిరగనీయం లాంటి మాటలు మాట్లాడడం మంచి పద్ధతి కాదని,భయాందోళనలకు గురిచేయాలని చూస్తే ఒక సెకను కూడా సహించే ప్రసక్తే ఉండదన్నారు.దాడులు చేస్తే భయపడతారు, ఫోన్లలో తిట్టి బెదిరిస్తే ముందుకు రారన్న ఆలోచనలను మానుకుని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ ప్రాంతాన్ని గతంలో ఎంత అభివృద్ధి చేశాం.ఏ రకంగా అభివృద్ధి చెందిందో అందరికీ తెలుసునన్నారు. గతంలో జరిగిన అభివృద్ధి కంటే మెరుగైన అభివృద్ధి చేసేలా ముందుకు సాగాలని, హుందాగా వ్యవహరించే విధానాన్ని అవలంబించాలని కోరారు. పత్రికా విలేకరులను, సోషియల్ మీడియా వారిని కొంతమంది బెదిరించే స్థాయికి వచ్చారంటే దీన్ని ఆదిలోనే అరికట్టాలన్నారు.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు తనకు అప్పులు ఇవ్వడం లేదని చెప్పుచుండడం అతని వైఫల్యం ఒప్పుకు న్నట్లుగా కనపడుతోందన్నారు.కరోనా సమయంలో ఆదాయ వనరులు పూర్తి స్థాయిలో సమకూరకు పోయినా, ఆదాయ వనరులు రాష్ట్రానికి రాకపోయినా అప్పటి సీఎం జగన్ సంక్షేమం, అభివృద్ధిని ఆపలేదని, కుంటి సాకులు చెప్పలేదన్నారు.కరవు తీవ్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కడప నుంచి తరలిపోతున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని నిలబెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకుపయోగపడే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును తరలిస్తూ , తెలుగు దేశం పార్టీ ప్యాలెస్ లాంటి బంగ్లా లో ఫోటోలు రిలీజ్ చేయడం వారికే చెల్లిందన్నారు. వీటినన్నింటినీ గమంచుకుని ఈ ప్రాంత ప్రజలకు మంచి, మేలు జరిగేలా కృషి చేయాలని, హుందా తనంగా వ్యవహరించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

---

# వక్ఫ్ బోర్డు ఆస్తులు కాజేయడానికి కుట్రపన్నుతున్న కేంద్ర ప్రభుత్వం

### - రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి

### - సిపిఐ,కాంగ్రెస్,బాస్ నాయకుల డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని సిపిఐ,ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ఇన్సాఫ్ కన్వీనర్ ముభరక్ అధ్యక్షతన స్థానిక బెంగుళూరు బస్టాండ్ వద్ద రెండు రోజులుపాటు రిలే దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమని,ఈ సవరణ కేవలం ముస్లిం మతం ఆర్థిక మూలాలను దెబ్బతీయడమేనన్నారు. ప్రధానమంత్రి హోం మంత్రి పార్లమెంటులో మాట్లాడుతూ ఈ బిల్లు వల్ల ముస్లింలకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.ఎనిమిది వందల సంవత్సరాలుగా కూడబెట్టిన ముస్లిం మతానికి చెందిన ఆస్తులకు ముస్లిం ఎతరులను వక్ఫ్ బోర్డు మెంబర్లుగా నియమిస్తే అభివృద్ధి జరుగుతుందాఅభివృద్ధిని ఆకాంక్షించే వారైతే వక్ఫ్ బోర్డుకు ఆస్తులు ఇవ్వాలంటే ఐదు సంవత్సరాల ముస్లిం అయి ఉండాలనే నిబంధనలు పెడతారా? ఏమతంలో లేని చట్ట సవరణ వక్ఫ్ బోర్డు విషయంలో ఎందుకు చేశారన్నారు.బిజెపి కేవలం మత రాజకయాలు చేస్తూ,మతాల మధ్య చిచ్చు పెడుతూ,మతసామరస్యాన్ని దెబ్బ తీస్తూ మతవిద్వేశాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందుతుందన్నారు.దేశవ్యాప్తంగా 9.40 లక్షల ఎకరాలు వక్ఫ్ ఆస్తులను అంబానీ ఆదానీ కంపెనీలకు అప్పగించడానికి చట్ట సవరణ చేశారే తప్ప ముస్లింల ప్రయోజనాలకోసం కాదన్నారు.వక్ఫ్ బోర్డులో మెజారిటీ సభ్యులు ముస్లిం ఏతరులను పెట్టడం పెద్ద కుట్ర అని,భవిష్యత్తులో వక్ఫ్ ఆస్తులను కాజేయడానికే అన్నారు.బిజెపి ప్రభుత్వం దేశ భవిష్యత్తును అందాకారంలోకి నేడుతుందన్నారు.ఇలాంటి దుర్మార్గమైన బిల్లులను సమర్థిస్తూ ఈ రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు కూడా పార్లమెంట్లో రాజ్యసభలో ఓట్లు వేశారని,ఈ మూడు పార్టీలకు ముస్లింల ఓట్లు మాత్రమే కావాలి తప్ప వాళ్ళ ప్రయోజనాల్ని ఏమాత్రం పట్టించుకోరన్నారు.వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేసుకునేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సాంబశివ,నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి,రెడ్డి, ముభారక్,జబీవుల్ల,నజీర్,అబ్బుల్లా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే అత్యుత్తమ ఫలితాలు సాధ్యం

### - ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఉమా అమరేశ్వరి



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** తమ కళాశాలలో అపార అనుభవం,అంకితభావం కలిగిన అధ్యాపక బృందం విద్యార్థులపై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వలనే తాము ఈ ఫలితాలను సాధించామని పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి ఉమా అమరేశ్వరి అన్నారు.శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల నేపథ్యంలో ఆమె సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందించిన ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,ఉచిత మధ్యాహ్న భోజన పథకం,ప్రత్యేక స్టడీ అవర్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులపై సైతం ప్రత్యేక శ్రద్ధ కనబరచడం వలనే ఈ ఫలితాలను సాధించామన్నారు.తమ కళాశాలలో బైపిసి విద్యార్థిని ఎస్.ఫలక్ నాజ్ 1000 మార్కులకుగానూ 950 మార్కులు సాధించి కాలేజ్ టాపరుగా నిలిచారన్నారు.అంతేకాకుండా తమ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు 74% ఉత్తీర్ణత సాధించారన్నారు.పాసైన విద్యార్థులలో ఎక్కువ శాతం (20%) ఏ-గ్రేడ్ సాధించారన్నారు.కళాశాలలో అపార అనుభవం,అంకితభావం కలిగిన అధ్యాపకులు తమ సొంత ఖర్చులు భరించి సాయంత్రం పూట విద్యార్థులకు అల్పాహారాన్ని అందించి ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించిన అధ్యాపక బృందానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్,ఎం అండ్ టి,ఎం.ఎల్.టి, సిరికల్చర్ గ్రూపులలో అడ్మిషన్లు జరుగుతున్నాయని,అర్హత పొందిన విద్యార్థినీ,విద్యార్థులు తమ కళాశాలను సందర్శించి,ప్రైవేటు,కార్పొరేట్ కళాశాలకు ధీటుగా మెరుగైన సౌకర్యాలతో విద్యాభ్యాసం అందిస్తున్న తమ పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు.

# టిడిపి కార్యాలయం వద్ద తెలుగు తమ్ముళ్లు బాహా బాహి

### -ఒకే వర్గానికి కొమ్ము కాస్తున్నారని రచ్చకు దిగిన తెలుగు తమ్ముళ్లు.

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు టిడిపి కార్యాలయంలో శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి, జోన్ 4 కోఆర్డినేటర్లు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న టిడిపి తమ్ముళు కార్యాలయంలోకి చొర బడి బాహాబాహికి దిగారు. గత కొంతకాలంగా టిడిపి అధికార పార్టీ నాయకులపై కొన్నివర్గాల చెందిన నాయకులు మరియు కార్యకర్తలు మనోభావాలు దెబ్బతింటున్నాయని కారణంతో ఒక్కసారిగా ఇన్చార్జి మంత్రి, జోన్ 4 నాయకులు ఒక్కసారిగా టిడిపి కార్యాలయానికి రావడంతో అందులో సమావేశాన్ని కొంతమందితోనే చర్చిస్తున్నారన్నారు. సమాచారం రావడంతో మూడు వర్గాలకు చెందిన నాయకుల అభిమానులు కార్యకర్తలు దాడి చేశారని ఆఫీసులో ఉన్న అద్దాలను కుర్చీలను ధ్వంసం చేశారు కేవలం ఒక వర్గానికే కొమ్ముకాస్తున్నారు. అన్న సమాచారంతో ఉప్పొంగిన ఆవేశంతో కార్యకర్తలు బహిరంగంగానే రచ్చకు దిగినట్లు కార్యకర్తల్లో కొంతమంది చర్చించుకుంటున్నారు. అయితే ఈ ఘర్షణలో వై కోటకు చెందిన ఈశ్వరుని టిడిపి కార్యకర్తకు మెడదగ్గర చేతి దగ్గర అద్దాలు గుచ్చుకోవడంతో తీవ్రంగా రక్తస్రావం అయినట్లు మరోవ్యక్తి కూడా గాయాలయ్యాయని తెలిసింది .అదేవిధంగా స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో కొంతవరకు రచ్చ తగ్గింది 9 నెలలుగా టిడిపి కార్యకర్తలు పలు రకాలుగా ఓపికతో ఉన్నా కూడా అధికార పార్టీకి చెందిన ఒక వర్గం కుటుంబ పాలనను వ్యతిరేకించి ఈదాడికి కారణమైనట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు